తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి


www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగామ | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్

గురువారం
13 నవంబర్ 2025


పేజీలు : 08

Follow :

# కరీమాబాద్‌లో నకిలీ వైద్యులు

- అడ్డగోలుగా ఇంజెక్షన్స్ వేస్తూ ప్రజలతో చెలగాటం
- వైద్యులు నరేష్ కుమార్, దిలీప్ కుమార్, శిరీష్ కుమార్ వెల్లడి



**వరంగల్ బ్యూరో, నవంబర్ 12 (జనం సాక్షి) :** తెలంగాణ వైద్య మండలి చైర్మన్ డా కె. మహేష్ కుమార్ మరియు రిజిస్ట్రార్ డా డి. లాలయ్య కుమార్ ఆదేశాల మేరకు నకిలీ వైద్యులు / ఆర్ఎంపీ / రూరల్ మెడికల్ ప్రాక్టిషనర్స్ పై తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఇద్దరు నకిలీ వైద్యులు పట్టుబడ్డారు. వైద్యవృత్తి పవిత్రతను కాపాడడం, ప్రజల ఆరోగ్యాన్ని రక్షించడం లక్ష్యంగా తెలంగాణ వైద్య మండలి (టీజీఎంసి) యాంటీ-క్వాకరీ కమిటీ చర్యలు వేగవంతం చేసింది. ఈ క్రమంలో వరంగల్ నగరంలోని కరీమాబాద్ ప్రాంతంలో నకిలీ వైద్యులపై తనిఖీ చేసి ఇద్దరు క్వాక్స్‌ను పట్టుకున్నారు. వీరు ఎటువంటి వైద్య అర్హతలు లేకుండా ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతూ ప్రమాదకరమైన ఇంజెక్షన్లు వేస్తున్నట్లు గుర్తించి శాస్త్రీయ పరమైన ఆధారాలు అధికారులు సేకరించారు. పట్టుబడిన నకిలీ వైద్యులు/ రూరల్ మెడికల్ ప్రాక్టిషనర్స్/ క్వాక్స్ గడ్డం హరీశ్ - గత 4 నెలలుగా నకిలీగా ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నడుపుతూ గర్భిణీ స్త్రీలకు వైద్యుల సలహా లేకుండా స్టెరాయిడ్ ఇంజెక్షన్లు (బేటా మిథసన్) వేస్తూ ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్నాడు. గడ్డం శ్రీనివాస్ - 15 -20 సంవత్సరాలుగా మెడికల్ ప్రాక్టీస్ చేస్తూ జంట మైసన్ డిప్లొకాన్ వంటి ప్రమాదకర ఇంజెక్షన్లను నిర్దేశం లేకుండా వాడుతున్నాడు. ఇతనికి స్వయంగా వినికిడి సమస్య ఉండగా రోగులను ఎలా చికిత్స చేస్తాడో అనేది ఒక పెద్ద ప్రశ్న. ఈ తనిఖీ లలో డా. నరేష్ కుమార్ వేములపల్లి(టీజీఎంసి సభ్యుడు/ చైర్మన్, పబ్లిక్ రిలేషన్స్ కమిటీ ), డా. ఎస్. శిరీష్ కుమార్, డా. ఎం. దిలీప్ కుమార్ - వైద్య మండలి లీగల్ మరియు యాంటీ-క్వాకరీ కమిటీ, వరంగల్ శాఖ సభ్యులు పాల్గొన్నారు. వరంగల్ , హన్మకొండ జిల్లా క్లినిక్ రిజిస్ట్రేషన్ అథారిటీ అయిన కలెక్టర్ కి గతంలో జిల్లాలో కేసులు అయిన 53 మంది నకిలీ వైద్యుల సెంటర్స్ సీజ్ చేసి తగు చర్యలు తీసుకోవాలని రిజిస్టార్ డా లాలయ్య కుమార్ ద్వారా గత వారం సిఫార్సు చేసారని తెలియ చేశారు. వీరిద్దరిపై తెలంగాణ మెడికల్ ప్రాక్టిషనర్స్ రెగ్యులేషన్ యాక్ట్ (టి ఎన్ టి ఆర్) మరియు ఎన్ఎంసి చట్టాల ప్రకారం కేసులు నమోదు చేయ బడుతాయి . సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఎఎఫ్ఐ నమోదు చేసి న్యాయపరమైన చర్యలు చేపడుతారు. చట్ట ప్రకారం 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు 10 లక్షల వరకు జరిమానా విధించవచ్చు. స్టెరాయిడ్లు, యాంటీబయోటిక్స్, నొప్పి మందుల దుర్వినియోగం వల్ల ప్రమాదాల స్టెరాయిడ్‌లను నిర్దేశం లేకుండా వాడడం వలన రోగనిరోధక శక్తి తగ్గిపోవడం, షుగర్ పెరగడం, గర్భిణీ స్త్రీలలో ప్రమాదకర ఫలితాలు రావచ్చు. యాంటీబయోటిక్స్ అజాగ్రత్తగా వాడడం వల్ల యాంటీబయోటిక్ రెసిస్టెన్స్ పెరిగి భవిష్యత్తులో సాధారణ ఇన్ఫెక్షన్లు కూడా చికిత్సకు స్పందించవు. నొప్పి మందులు, ఇంజెక్షన్లు (డిక్లోఫెనాక్ వంటి) నిర్దేశం లేకుండా వాడడం వల్ల కిడ్నీ, కాలేయ నష్టం కలుగుతుంది. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ఏ డాక్టర్ నరేష్ డాక్టర్ దిలీప్ మాట్లాడుతూ అర్హత లేని వ్యక్తుల వద్ద వైద్యం చేయించుకోవద్దు. మీ ఆలోపతీ వైద్యుడు ఎంబీబీఎస్ చదివి ఉన్నాడా లేదా మరియు సంబంధిత స్పెషలిస్ట్ నిపుణుడు అయినట్లు ధృవీకరించుకోండి. నకిలీ వైద్యులు అయిన ఆర్ ఎం పి /రూరల్ మెడికల్ ప్రాక్టిషనర్స్ /పి ఎం పి లు ఇంజెక్షన్స్ వేయడం కాని, అబార్షన్లు చేయడం కాని గుర్తిస్తే వెంటనే టీజీఎంసి నెంబర్ 9154382727 కి వాట్సాప్ ద్వారా సమాచారం ఇవ్వండి. ప్రజల ఆరోగ్యమే మా ప్రాధాన్యం - నకిలీ వైద్యులకి కి చోటు లేదు అని వివరించారు.



## అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలి

- నాణ్యతతో రాజీపడేది లేదు
- తేడా వచ్చిన ఉపేక్షించేది లేదు
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**ములుగు ప్రతినిధి, నవంబర్ 12(జనంసాక్షి) :** శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి ఎట్టిపరిస్థితుల్లోనూ డిసెంబర్ 20 లోగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. బుధవారం ములుగు జిల్లా ఎస్ఎస్ తాడ్వాయి మండలం మేడారం కు హెలికాప్టర్ లో 11 గంటల 30 నిముషాలకు చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఎస్సి,ఎస్టీ, గిరిజన సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, చీఫ్ మినిస్టర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కేఎస్ శ్రీనివాసరాజు లకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్పీ శబరీష్ పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు.

వార్త మెయిన్ 1లో

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



- రాష్ట్ర కార్మిక మంత్రి గడ్డం వివేకానంద

**మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 12, (జనంసాక్షి) :** రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లాలోని చెన్నూర్ మండలం శివలింగాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సి. సి. ఐ. పత్తి కొనుగోలు కేంద్రాన్ని అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ.... రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా పత్తి, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం ఉత్పత్తులను కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా పంట ఉత్పత్తులను కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులు నిబంధనల ప్రకారం తేమ శాతం, ఇతర ప్రమాణాలను పాటిస్తూ నాణ్యమైన పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. పత్తి క్వింటాలుకు 8 వేల 100 రూపాయలుగా కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించిందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు కేంద్రాలలో అవసరమైన సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

# మాదక ద్రవ్యాల నివారణ పట్ల అవగాహన కల్పించాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ ప్రతినిధి, నవంబర్ 12(జనంసాక్షి):** మాదక ద్రవ్యాల రవాణా నియంత్రణ నివారణ పట్ల అవగాహన కల్పించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. బుధవారం వరంగల్ కలెక్టరేట్లో జిల్లా నార్కోటిక్ కమిటీ సమావేశంలో ఆమె పాల్గొని అధికారులకు పరు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి మాట్లాడుతూ పాఠశాలలు, కాలేజీల, ప్రాంగణంలో విద్యార్థిని విద్యార్థులకు మత్తు పదార్థాల విక్రయ దారులను కనిపెట్టాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో స్ఫూర్తి కార్యక్రమంలో నార్కోటిక్ అధికారులను భాగంచేసి విద్యార్థిని విద్యార్థులకు అవేర్నెస్ కల్పించాలని అన్నారు. ప్రస్తుత విద్యార్థులు రేపటి బావిభారత పౌరులుగా తీర్చిదిద్దుటకు విద్యాలయాలు, సమాజం మంచి మార్గం నిర్దేశకాలు అవ్వాలని, అందుకు సంబంధిత శాఖల అధికారులు, టీచర్లు, తల్లిదండ్రులు బాధ్యత తీసుకొని వారి రోజువారి దినచర్య ఆధారంగా వారి ప్రజ్ఞను అంచనావేసి వారిని భవిష్యత్ తరాలకు. వారసులు గా తీర్చి దిద్దాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని ట్రస్పోర్ట్ శాఖలు రైల్వే ,బస్సు స్టాండ్స్ ఏరియాలను తరచూ పోలీసులు పెట్రోలింగ్ చేసినట్లు అయితే మత్తు పదార్థాల నివారణ అరికట్టవచ్చున్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో అనునిత్యం మత్తు పదార్థాలు రవాణా లో పెట్రోలింగ్ చేయాలని ,స్కూల్స్ కాలేజీల లోని కూడా తరచూ అవేర్నెస్ కల్పించాలని డీసీపీ ఈస్ట్ జోన్ అధికారి అంకిత్ కుమార్ సక్వాల్ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి వరంగల్ శుభం, నర్సంపేట ఏసిపి రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట ఏసీపి నరసయ్య, బి రమేష్ చందర్, డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ ప్రకాష్, డాక్టర్ భరత్ కుమార్ సైకాలజిస్ట్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ధర్మపోరాట దీక్షని విజయవంతం చేయండి

### బీసీ జేఏసీ చైర్మన్ చీర బిక్షపతి,కన్వీనర్ కట్ల విష్ణు



**గూడూరు,నవంబర్12(జనంసాక్షి)** నేడు గూడూరు మండల కేంద్రంలో నిర్వహించే ధర్మపోరాట దిక్షను విజయవంతం చేయాలనీ బీసీ జేఏసీ చైర్మన్ చీర బిక్షపతి, కన్వీనర్ కట్ల విష్ణు తెలిపారు.బుధవారం గూడూరు మండల కేంద్రంలో బీసీ రాష్ట్ర నాయకులు పెదకాసు కుమారస్వామి ఆధ్వర్యంలో బీసీ ధర్మదీక్ష పోరాట కార్యక్రమం ఏర్పాట్ల గూర్చి నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ బీసీలకు విద్య,ఉద్యోగ,స్థానిక ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు పెంచడానికి పార్లమెంట్లో రాజ్యాంగ సవరణచేసి,తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలనే ప్రధాన డిమాండ్ తో గూడూరు మండల బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీల ధర్మ పోరాట దీక్ష నేడు స్థానిక అంబేద్కర్ ప్రాంగణంలో నిర్వహించ తల పెట్టినందున బీసీ బాందవులు,బీసీ నాయకులు, కుల సంఘాలనాయకులు,వివిధరాజకీయపార్టీలో ఉన్న బీసీ నాయకులు, విద్యార్ధి,ఉద్యోగసంఘాల నాయకులు,సబ్బండ బీసీ ప్రజానీకమంతా ఈ ఒక్కరోజు జరిగే బీసీల ధర్మాదీక్షలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ ముఖ్య నాయకులు ముక్తవరపు సత్యనారాయణ,గుర్రపు యాకాంబ్రం ,నూకల ఉపేందర్,వల్లెపు శ్రీనివాస్,జిల్లా రమేష్, పోతరాజు రవి,తదితరులు పాల్గొన్నారు.....

## ఘనంగా కాంగ్రెస్ రాష్ట్ర యువనాయకుని జన్మదిన వేడుకలు



**బచ్చన్నపేట నవంబరు 12 ( జనం సాక్షి):** జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి తనయుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు బచ్చన్నపేట మండల కేంద్రంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మధ్యన ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని పార్టీ కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చిన అందుబాటులో ఉంటానని కంటికి రెప్పలా చూసుకునే బాధ్యత నాదేనని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర. జిల్లా. మండల నాయకులతోపాటు యూత్ కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## అమిన్ సాగర్ చెరువు మత్తడి ధ్వంసం



**చెన్నారావుపేట, నవంబర్ 12 (జనం సాక్షి):** అమీనాబాద్ గ్రామంలోని అమిన్ సాగర్ చెరువు మత్తడిని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. గ్రామస్తుల కథనం ప్రకారం... అమీనాబాద్ గ్రామ శివారులోని అమిన్ సాగర్ చెరువు మత్తడిని గుర్తు తెలియని వ్యక్తులు గత కొద్ది రోజుల క్రితం ధ్వంసం చేశారన్నారు. దీంతో మత్తడి నుండి చెరువులోని సాగునీరంతా వృధాగా పోతుందన్నారు. ఈ చెరువు కింద సుమారు 120 ఎకరాల వరకు సాగవుతుందని మత్తడిని ధ్వంసం చేయడం మూలంగా చెరువులోని సాగునీరంతా వృధాగా బయటకి వెళ్ళిపోతుందని ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులకు తెలిపిన తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెరువులోని సాగునీరు వృధాగా పోవడం మూలంగా రానున్న వేసవిలో పంటలకు సాగునీరు అందక అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులు స్పందించి చెరువులోని సాగునీరు వృధాగా పోకుండా మత్తడిని మరమ్మత్తులు చేయాలని ఆయకట్టు రైతులు, గ్రామస్తులు కోరుతున్నారు.

## సిపిఐ 100 సంవత్సరాల పండుగను కుటుంబ సమేతంగా బహిరంగ సభలో పాల్గొనాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి



**తొర్రూరు , నవంబర్ 12( జనం సాక్షి)** : నేడు తొర్రూర్ కేంద్రం లోని లయన్స్ భవన్ లో సిపిఐ మండల విస్తృత స్థాయి సమావేశానికి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి మాట్లాడుతూ దేశంలో కార్పొరేట్ పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా పోరాడడానికి వామపక్ష పార్టీలు ఏకమై పోరాటం సాగించాలన్నారు అడవుల్లో మావోయిస్టులు సాయుధ పోరాట పందాలు సాయుధ పోరాట పందాను వీడి కొత్త పందాలు వామపక్షాలతో కలిసి పనిచేయాలన్నారు దేశంలో ఓట్ల చోరీ చేసి మూడోసారి బిజెపి అధికారంలోకి వచ్చింది కానీ ఓట్ల చోరీ కాకుండా ఎన్నికలు జరిగితే బిజెపి కేవలం 100 సీట్లు వచ్చే ఈ కలిసి పనిచేయాలన్నారు దేశంలో ఓట్ల చోరీ చేసి మూడోసారి బిజెపి అధికారంలోకి వచ్చింది కానీ ఓట్ల చోరీ కాకుండా ఎన్నికలు జరిగితే ఈసీ స్పందించకపోవడం దారుణం అన్నారు దేశం బానిసత్వంలో ఉన్నప్పుడు పీడిత, తాడిత, ప్రజలకు దివిటీగా వారి, జీవితాలను త్యాగం చేసి,ఎన్నో వీరోచిత పోరాటాలు జరిపి వాటికి నాయకత్వం వహించి అమరులైన వీరుల త్యాగాలతో శతవసంతాలు పూర్తి చేసుకుంది ఐదు లక్షల మందితో ఖమ్మంలో జరిగే ఖమ్మంలోసిపిఐ శతాబ్ది సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సిపిఐ మాజీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు, సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్, సహాయ కార్యదర్శిలు గణపురం లక్ష్మణ్, పేరబోయిన కిరణ్ కుమార్, ముద్దరబోయిన వెంకన్న, బూరుగు యాదగిరి,కోటగిరి యకాంతం, గూడెల్లి ఎల్లయ్య, ఈశ్వరయ్య, బొల్లు శీను, బొల్లు వెంకన్న, మంగళపల్లి మల్లయ్య, చంద్రయ్య, వెంకటేశ్వర్లు,

# ఏజెన్సీ భూములు మాయం

## అవినీతికి అడ్డగా మారిన రెవిన్యూ కార్యాలయం



**నూగూర్ వెంకటాపురం నవంబర్ 12(జనం సాక్షి):-** ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం మండలంలో ప్రభుత్వ భూములు గిరిజనేతరుల కబంధ హస్తాల్లో ఉన్నాయని పూనెం సాయి ఆరోపించారు.వెంకటాపురం మండలం మరికాల సర్వేనెంబర్ 9 లో బడ గిరిజనేతరుల అక్రమ పట్టాలను రద్దు చేయాలని,జి ఎస్ పి ఆధ్వర్యంలో తాసిల్దార్ వేణుగోపాల్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి మాట్లాడుతూ.షెడ్యూల్ ప్రాంతమైన వెంకటాపురం మరికాల (జెడ్) సర్వే నెంబర్ 9లో 1/70 చట్టానికి విరుద్ధంగా వలస బడా గిరిజనేతరులకు రెవిన్యూ అధికారులు ఎలా? పట్టాలు ఇచ్చారని ఆయన మండిపడ్డారు.అక్రమార్కులతో అవినీతి అధికారులు కూడా చేదోడు వాదోడుగా నిలుస్తూ ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కుతున్నారని ఆయన అన్నారు.దొడ్డి దారిన పట్టాలు పొందేందుకు గిరిజనేతరులు ప్రయత్నాలు చేస్తుంటే వారికి అధికారులు కూడా వత్తాసు పలుకుతూ ప్రభుత్వ భూములను వారి సొత్తు చేస్తున్నారని,అలా ఏజెన్సీ ప్రభుత్వ భూములు మొత్తం గిరిజనేతరుల కబంధహస్తాల్లోకి చేరుతున్నాయని ఆయన ఆరోపించారు. మరికాల జెడ్ రెవెన్యూ రికార్డు ఆధారంగా సర్వే నెంబర్ 9 లో ఉన్న భూమి మొత్తం ప్రభుత్వం పరిధిలో ఉండాలి,కానీ రెవిన్యూ అధికారుల చేతివాటంతో ప్రభుత్వ భూమిని గిరిజనేతరులకి వారసత్వ భూములుగా రెవిన్యూ అధికారులు చిత్రీకరించారని ఆయన వాపోయారు.ఈ సమస్యను పూర్తిస్థాయిలో జిల్లా కలెక్టర్ విచారణ జరిపి అక్రమ పట్టాలు రద్దు చేయాలని,అలాగే భూమిలేని ఆదివాసులకు ఆ భూమిని కేటాయించాలని పూర్తి వాస్తవ రికార్డ్ ఆధారాలతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి, గొండ్వాన సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.జి ఎస్ పి ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ ,తదితరులు ఉన్నారు.

## గురుకుల డిగ్రీ కళాశాలలో స్వయం ఉపాధి శిక్షణా తరగతులు ప్రారంభం



**వరంగల్ ఈస్ట్, నవంబర్ 12 (జనం సాక్షి)**తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ వరంగల్ తూర్పు కళాశాల నందు జన్ శిక్షణ్ సంస్థాన్ స్కిల్ డెవలప్ మెంట్ ప్రోగ్రాం వరంగల్ వారి ఆధ్వర్యంలో 1.ఫ్రంట్ ఆఫీస్ అసిస్టెంట్2.ఆఫీసు అసిస్టెంట్ 3.ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ 4. బ్యూటీషియన్ ట్రైనింగ్ అనే ఈ నాలుగు కోర్సులను విద్యార్థుల్లో వృత్తి విద్యా నైపుణ్యాలను మెరుగుపరచుటకు గాను జన్ శిక్షణ్ సంస్థాన్ వారు ప్రారంభిస్తున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డా. వి.రాధిక తెలిపారు.ఈ కార్యక్రమంలో జె.ఎస్.ఎస్ డైరెక్టర్ ఎం.డి ఖాజా మసియోద్దీన్ గారు మాట్లాడుతూ -విద్యార్థులలో అకడమిక్ విద్యతో పాటు స్వయం ఉపాధి రంగాలకు సంబంధించిన వృత్తి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలనీ, స్వయం సమృద్ధిని సాధించేందుకు ఇవి దోహదపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగాకోర్సు ప్రారంభించుటకు గాను అవసరమైన రికార్డ్ బుక్స్, బ్యూటిషన్ కోర్స్ కు సంబంధించిన వస్తు సామాగ్రిని విద్యార్థులకు సంస్థ వారందజేశారు. పాల్గొన్న వారిలో డాక్టర్ తిరుపతి భూక్య ప్రోగ్రామ్ ఆఫీసర్, పి రాజు అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్, కె.సుజిత్ అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ మరియు జె.సుప్రియ, అర్షియా అంజుమ్ రిసోర్స్ పర్సన్ లు ఉన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ అధ్యక్షతన జరిగిన ప్రారంభ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.స్రవంతి, కళాశాల స్కిల్ డెవలప్ మెంట్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ పి. వీణ లతో పాటు కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులందరూ పాల్గొన్నారు.

## జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం



**బెల్లంపల్లి, నవంబర్ 12 , (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా పల్లె టూరి బస్టాండ్ వద్ద బుధవారం జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. ఈసందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని, ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని, దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా 2012 ఏప్రిల్ 13న ప్రారంబించామన్నారు. దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. నేడు 372వ సారి దాత గాజుల స్వామి జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యుల సహకారంతో యాచకులకు, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ అన్నదాన కార్యక్రమం ద్వారా సుమారు 180 మందికి అన్నదానం చేశామన్నారు. ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కోసం మరింత మంది దాతలు ముందుకు రావాలని, సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు, జనహిత సేవా సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కాంపెల్లి విజయ్ కుమార్, ఉపాధ్యక్షురాలు హనుమండ్ల రమాదేవి, కార్యవర్గ సభ్యులు నరినేని రాజేష్, బిమిని కనకయ్య, సమత, నిచ్చకోల గురుస్వామి, బోనాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనాల తనిఖీ



**భీమదేవరపల్లి, నవంబర్ 12 (జనంసాక్షి):** రోడ్డు ప్రమాదాలను అరికట్టే లక్ష్యంతో పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ ఆధ్వర్యంలో బుధవారం భీమదేవరపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామ శివారులో విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ముల్కనూరు ఎస్సై రాజు,వంగర ఎస్సై దివ్య, ఎల్కతుర్తి ఎస్సై ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.తనిఖీల సమయంలో త్రిబుల్ రైడింగ్ హెల్మెట్ లేకుండా ప్రయాణం ఓవర్‌లోడింగ్ చేసిన భారీ వాహనాలు వంటి నిబంధనల ఉల్లంఘనలను గుర్తించి సంబంధిత డ్రైవర్లపై జరిమానాలు విధించారు. అతివేగంగా నిర్లక్ష్యంగా వాహనాలు నడిపే డ్రైవర్లకు సీఐ పులి రమేష్ కౌన్సెలింగ్ నిర్వహించి.ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు పోలీసులు ఇలాంటి తనిఖీలు తరచూ కొనసాగిస్తామని తెలిపారు.

## నేడు బీసీల ధర్మ పోరాట దీక్ష



**పరకాల, నవంబర్ 12 (జనంసాక్షి):** రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపు మేరకు నేడు పరకాల పట్టణంలో బీసీ సంఘాల ధర్మ పోరాట దీక్ష నిర్వహిస్తున్నట్టు జాతీయ బీసీ సంక్షేమ సంఘం పరకాల నియోజకవర్గ ఇన్చార్జి ఆముదాల పల్లి మల్లేష్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శా తం రిజర్వేషన్ సాధన కోసం ధర్మ పోరాట దీక్ష చేపడుతున్నామని అన్నారు. పరకాల బస్టాండ్ కూడలిలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరిగే దీక్షలో అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు, బీసీ సంఘాల నాయకులు, మహిళలు, యువ త, విద్యార్థులు, ప్రజా సంఘాలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# రాజ్యాంగ రక్షణకై ఛలో ఢిల్లీ

- బుట్టి సత్యనారాయణ
- మల్యాల బాల నర్సయ్య



**బచ్చన్నపేట నవంబర్ 12 (జనంసాక్షి):** జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో ఈనెల 26వ తారీఖున జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో నవంబర్ 26న రాజ్యాంగ రాజ్యాంగ రక్షణకై చలో ఢిల్లీ కార్యక్రమ వాల్ పోస్టర్ను బుధవారం బచ్చన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విజ్ఞాన భవన్ వద్ద రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ. జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్యాల బాల్ నరసయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బుట్టి సత్యనారాయణ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి ఎంతకైనా పోరాటం చేయాలని, రాజ్యాంగ హక్కులను సాధించడానికే జాతీయ మాలమహానాడు ఛలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. పార్లమెంట్ కు అంబేద్కర్ పేరు పెట్టాలి జాతీయస్థాయిలో మాల, మహార్ అనుబంధ కులాల సర్వతో ముఖాభివృద్ధి కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని శాస్త్రీయమైన లెక్కలు లేకుండా చేసిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, రోస్టర్ జీవో నెం. 99, జీవో నెం. 29 రాజ్యాంగ వ్యతిరేకం తక్షణమే పునః సమీక్షించాలని ప్రైయివేటు రంగంలో రిజర్వేషన్ల చట్టం తీసుకురావాలని ఎస్సీ రిజర్వేషన్ల శాతాన్ని 15% నుండి 20% శాతానికి పెంచాలని దళితులపై దాడులను అరికట్టి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని న్యాయస్థానాల్లో రాజ్య సభలో రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. భారత రాజ్యాంగాన్ని అన్ని ప్రాంతీయ భాషల్లో నాన్- డీటైయిల్డ్ గా విద్యార్థులకు అందించాలన్నారు.కరెన్సీ నోట్లపై భారతరత్న అంబేడ్కర్ గారి ఫోటోను ముద్రించాలని బ్యాగరి, కాటికాపరులకు జాతీయస్థాయిలో తగిన గుర్తింపుతో పాటు కేంద్ర ప్రభుత్వం గౌరవ వేతనం అందించాలని ఎస్సీ ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రకాల సహకారాలు అందించాలన్నారు. రాజ్యాంగ పీఠికను ప్రేయర్లలో తప్పకుండా చదివేల చేయాలని నవంబర్ 26న జరిగే ఛలో ఢిల్లీని విజయవంతం చేయడానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలిని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నరసయ్య, జనగామ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీరాం వెంకటేష్, . వెంకన్న బాబు, బచ్చన్న పేట మండల అధ్యక్షులు తమ్మిడి మహేందర్, సానాది క్రాంతి, మద్దూరి కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నస్పూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్



**నస్పూర్ (జనంసాక్షి):** వార్షిక తనిఖీల్లో భాగంగా మంచిర్యాల జోన్ నస్పూర్ పోలీస్ స్టేషన్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం తనిఖీ చేశారు.తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనీతీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ కి సంబంధించిన పలు రికార్డులను తనిఖీ పరిశీలించారు. విజబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ నిర్వహించాలి గ్రామాలను,కాలనీలను సందర్శించి ప్రజలతో మమేకమై ప్రజలలో నమ్మకాన్ని కలిగించడంతో పాటు పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలని,ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతో పాటు, మర్యాద పూర్వకంగా వారి సమస్య వినాల్సిన బాధ్యత ఉంది అని సీపీ అన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని రోడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేయాలని,శాఖల సమన్వయంతో బ్లాక్ స్పాట్లకు గుర్తించి ఆ ప్రాంతాల్లో ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.లోక్ అదాలత్‌లో రాజీ పడదగిన కేసులు రాజి పడేవిధంగా ఇరువర్గాలతో మాట్లాడి రాజీ మార్గం రాజ మార్గం అని సూచించాలని తెలిపారు.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు.తనిఖీల్లో మంచిర్యాల డీసీపీ భాస్కర్,ఏసిపీ ప్రకాష్, మంచిర్యాల రూరల్ సీఐ అశోక్ కుమార్,ఎస్.ఐ ఉపేందర్ పాల్గొన్నారు.

## వేముల వెంకన్న కుటుంబ సభ్యులను పరామర్శించిన: ఝాన్సీ రెడ్డి



**పెద్దవంగర నవంబర్ 12(జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీకి వేముల వెంక న్న తీరని లోటు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలో ఉప్పరిగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ వేముల వెంకన్న ఇటీవల మృతి చెందారు, విషయం తెలుసుకున్న టీపీసీసీ వైస్ ప్రెసిడెం ట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి, నివాసా నికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. వేముల వెంకన్న, పార్టీకి చేసిన సేవలను స్మరిం చుకు ని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యుల కు ధైర్యం నింపు తూ, పార్టీ తరపున పూర్తి మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు. వారి వెంట ముద్దసాని సురేష్, సోమా శేఖర్, సైదులు, బానోత్ గోపాల్, రంగు మురళి, రవీందర్ రెడ్డి, లింగమూర్తి, బానోత్ సోమన్న, ఉన్నారు..

## సింగపురం ఇందిరా కు శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 12 (జనంసాక్షి) :** టీపీటీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్టేషన్ ఘన్పూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి సింగపురం ఇందిరా జన్మదినం సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ బుధవారం సింగపురం ఇందిరను శాలు వాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ నియోజకవర్గ పరిస్థితులు స్టేషన్ ఘన్పూర్ నియోజక వర్గ ఇన్చార్జ్ సింగపురం ఇందిరను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకుడు ఇమ్మానియేల్ రాజ్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## భూ తగాదాలో గొడ్డలి, కర్రలతో దాడి



**బెల్లంపల్లి, నవంబర్ 12, (జనంసాక్షి):** భూ తగాదాలో ఇద్దరిపై గొడ్డలి, కర్రలతో దాడి చేసిన సంఘటన బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం మైలారం గ్రామంలో చోటుచేసుకుంది. నెన్నెల ఎస్సై కే ప్రసాద్ తెలిపిన వివ రాల ప్రకారం మైలారం గ్రామంలో కొమ్ము రాజేష్, కొమ్ము రామక్క ఉదయం ఇంటి వెనకాల పెరట్లో బ్రష్ చేసే సందర్భంలో అదే గ్రామానికి చెందిన కొమ్ము నాగయ్య, కొమ్ము రామక్క వారి కొడుకులు అయిన కొమ్ము మహేష్, కొమ్ము సాయికుమార్ అందరు కలిసి గొడ్డలి, కర్రలతో దాడి చేశారని వివరిం చారు. కొమ్ము రామక్కను కొడుతున్నారని కేకలు వేయగా, ఆపడానికి వెళ్లిన ఆమె కోడలు భాగ్యలక్ష్మిని కడుపులో తన్నారని చెప్పారు. రామక్కకు కాలుకు గాయంమై కాలు వాపు వచ్చిందని, కొమ్ము రాజేష్ ను ఇష్టం వచ్చినట్టు కర్రలతో కొట్టారన్నారు. అసలు గొడవకు కారణం 2 నెలల క్రితం వారికి భూ సంబంధిత తగాదాలు ఉండగా కోర్టు కొమ్ము రాజేష్ కు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. అట్టి భూమిని రాజేష్ పట్టా చేయించు కున్నాడు. ఈ విషయాన్ని మనస్సులో పెట్టుకోని, వారిపై దాడి చేసి, చంపు తాం అని చూసారని కొమ్ము భాగ్యలక్ష్మి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రసాద్ వివరించారు.

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా

# పద్మశాలి ఉద్యోగుల సంఘం ఎన్నికలు




**భూపాలపల్లి, నవంబర్ 12 (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఎన్నికలు ఈనెల 16న నిర్వహిం చడం జరుగుతుం దని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జిల్లా ఎన్నికల అధికారి పిట్ట ఉమాదేవి బుధ వారం విడుదల చేసిన ప్రకటనలో తెలి పారు. తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సం ఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సభ్యత్వం తీసుకున్న ప్రతి సభ్యుడు ఈనెల 16న ఉదయం 9 గంటలకు జరిగే జిల్లా కమిటీ ఎన్నికలలో పాల్గొనాలని కోరారు. భూపాలపల్లి పట్టణంలోని మంజూరు నగర్ బంగ్లాస్ ఏరియా ఇల్లందు క్లబ్లో జరిగే జిల్లా కమిటీ ఎన్నికలకు సభ్యులందరూ అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరా రు. అధ్యక్ష ప్రధాన కార్యదర్శులతో పాటు 23 మంది కార్యవర్గం ఎన్నిక నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఏర్పడి మూడు సంవత్సరాల పూర్తయిన సందర్భంగా ఈ ఎన్నిక నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు.

# కళ్యాణలక్ష్మి పథకంతో అర్హులైన లబ్ధిదారులందరు లబ్ధిపొందాలి

### బోథ్ ఎమ్మెల్యే



**నేరడిగొండ నవంబర్12(జనంసాక్షి):** కళ్యాణ లక్ష్మీ పథకం ప్రతి పేదింటి ఆడబిడ్డలకు గొప్ప వరంలాంటిదని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. బుధవారం రోజున మండల కేంద్రంలో స్థానిక రైతు వేదికలో మండలానికి చెందిన వివిధ గ్రామాల అర్హులైన లబ్ధిదారులకు 52 కళ్యాణ లక్ష్మి చెక్కులను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ముందు చూపు వల్లే ప్రవేశ పెట్టిన కళ్యాణ లక్ష్మి పథకం ప్రతి పేదింటి ఆడబిడ్డలకు గొప్ప వరంలాంటిదని అన్నారు.పేద పెండ్లింటి ఆడబిడ్డలకు ఈ పథకం ద్వారా ఒక్క లక్ష పదహారు రూపాయలు సాయం అందించడం అంటే చాలా గొప్పవరం అని అన్నారు.ఈ ప్రభుత్వం ఆడబిడ్డకు తులం బంగారం ఇస్తామని బద్దల హామీతో అధికారంలో వచ్చిన ఈ ప్రభుత్వానికి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ నాయకులు మండల రెవెన్యూ అధికారులు తహసీల్దార్ కలీమ్,ఆర్ఐ నాగోరావు డిటి విశ్వనాథన్ పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి పరామర్శ

- నివాళులర్పించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్

**చెన్నారావుపేట, నవంబర్ 12 (జనంసాక్షి):** మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్ పరామర్శించారు.మండలంలోని కందిగడ్డ గ్రామంలోని ఔసల తండాలో తొంగురి వీరన్న తండ్రి హనుమంతు అనా రోగ్యంతో మరణించాడు. విషయాన్ని తెలుసుకున్న ఆయన కాంగ్రెస్ నాయ కులతో కలిసి వెళ్లి మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. అనం తరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, ప్రచార కార్యదర్శి మాధారపు చరణ్, గుగులోతు క్రిష్ణ, రాంచంద్, మెగ్యా నాయక్, బాపు నగర్ గ్రామ అధ్యక్షులు బాదావత్ రాజేందర్, ఎస్టీ సెల్ మండల ఉపాధ్యక్షులు గుగులోత్ రవీందర్, జైన్ సింగ్, వెంకన్న, బిచ్చ, తదితరులు పాల్గొన్నారు.



# నవంబర్ 14 నుండి జరిగే రిలే నిరాహార దీక్షలు జయప్రదం చేయండి

- ఇండ్లు పంపిణీ అయ్యేవరకు పోరాటం ఆగదు
- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజయ్య



**తొర్రూరు , నవంబర్ 12 (జనంసాక్షి) :** తొర్రూర్ లో నిర్మాణం పూర్తయిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంచాలని ఈనెల 14వ తేదీ నుండి తొర్రూర్ పట్ట ణ కేంద్రంలో జరిగే సామూహిక రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుణగంటి రాజయ్య పిలుపుని చ్చారు. బుధవారం తొర్రూర్ పట్టణ కేంద్రంలోని గోపాలగిరి రోడ్డులోని డబల్ బెడ్ రూమ్‌ల దగ్గర జరిగే నిరసన కార్యక్రమానికి రాజయ్య ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండీ యాకూబ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజయ్య మాట్లాడు తూ తొర్రూరు మండల కేంద్రంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలని గత 7 నెలలుగా పోరాటాలు చేస్తున్న కూడా, ప్రభుత్వం కానీ, అధికారులు గానీ స్పందించకుండా ఉండడం చాలా విడ్డూరంగా ఉందని అన్నా రు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం పూర్తి అయి 4 సంవత్సరాలు పూర్తి అవుతున్నప్పటికీ కూడా ఇండ్లు పంపిణీ చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు ఇండ్లు పంపిణీ చేయాలని దశలవారీగా అనేక రూపా ల్లో పోరాటాలు చేసినప్పటికీ కూడా స్పందన కరువైందని అన్నారు. అధికా రులు గాని ఎమ్మెల్యే గాని స్పందిస్తూ ఇండ్లు పంపిణీ చేస్తారు అని ఇన్ని రోజులు ఎదు రుచూశారు. ఎక్కడ స్పందన రాకపోవడంతో తొర్రూర్ లో ఉన్నటువంటి లబ్ధిదారులందరినీ కలుపుకొని సిపిఎం పార్టీ తొరూర్ మండల కమిటీ ఆధ్వ ర్యంలో సామూహిక రిలే నిరాహార దీక్షలు నవంబర్ 14వ తేదీ శుక్రవారం రోజు నుండి తొర్రూర్ లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ అమరవీరుల స్థూపం దగ్గర నిర్వహిస్తున్నాం. ఈ రిలే నిరాహార దీక్షలకు సంఘీభావంగా అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు సామాజిక సంఘాలు వ్యాపార వర్గాలు మేధావులు అందరు కూడా సంఘీభావం తెలిపి ఈ పేదల సమస్యను ప్రభు త్వానికి గుర్తుకు వచ్చేలా ఈ దీక్షలు సహకరించాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, మండల కమిటీ సభ్యులు దోనుక దర్గయ్య, పట్టణ కార్యదర్శి కొమ్ముబోయిన యాకయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఎండి అమీర్, సీపీఎం పార్టీ సభ్యులు కొమ్మనబోయిన పుష్ప, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట కమిటీ లీడర్లు శోభ, అరుణ, వరలక్ష్మి, అమీనా, షామీనా, శ్రీరంగం రాధా రామకృష్ణ, భవాని, రేణుక, మంజుల, గద్దల స్వరూప సాయిలు, నరేష్ ,కృష్ణ, ధర్మయ్య , మురళి, శోభ , భాగ్య, లక్ష్మి , గౌసియా, పాల్గొన్నారు.

# కామారెడ్డిలో బీసీ ఆక్రోశ సభ ను విజయవంతం చేయాలి

- 42 శాతం రిజర్వేషన్లు సాధించడం కోసం జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గొనాలి



**భూపాలపల్లి, నవంబర్ 12 (జనంసాక్షి) :** కామారెడ్డిలో నవంబర్ 15 వ తేదీన తలపెట్టిన బీసీ ఆక్రోశ సభను విజయవంతం చేయాలని బీసీ 42 శాతం రిజర్వేషన్స్ సాధన సమితి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నవంబర్ 15న జరిగే బీసీ ఆక్రోశ సభ కరపత్రాలను ఆవిష్కరిం చడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ క్యాతం మహేందర్ మాట్లాడుతూ గత 78 సంవత్సరాల స్వతంత్ర భారత ప్రయాణంలో దేశ జనాభాలో మెజారిటీ అయిన బీసీలు ప్రతి రంగంలోనూ అణచివేయబడ్డారు. రాజకీయ, ఆర్థిక, విద్యా ,ఉద్యోగ, వ్యాపార రంగాల్లో ఎక్కడ కూడా వారికి జనాభా నిష్పత్తికి సరిపడా ప్రాతినిధ్యం లేదు. రాజకీయంగా చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు లేవు ,అందువల్ల చట్టసభలలో వారి ఉనికి నామ మాత్ర మే. ఉద్యోగాలు విద్యా రంగాల్లో కూడా రిజర్వేషన్లు పూర్తిగా అమలు కావడం లేదు. రాష్ట్రంలో 130 కులాల బీసీ సమూహం రెండు కోట్ల నలభై లక్షల జనాభా ఉండగా ,వారు పొందుతున్న రిజర్వేషన్ కేవలం 29 శాతం మాత్రమే, ఈ పరిస్థితుల్లో బీసీ సమాజం మా వాటా మాకు కావాలి మా అధికారం మాకు కావాలి అనే నినాదంతో మేల్కొని తమ న్యాయబద్ధమైన హక్కుల కోసం యుద్ధం చేయాల్సిన పరిస్థితులు ఏర్పడినవి. హిస్సా ,ఇజ్జత్, హుకుమత్ కొరకు పోరాడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి అన్నారు. 42శాతం రిజర్వేషన్ ను భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలనీ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుతానికి డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో మాజీ ఎంపీటీసీ కలిపాక రవి, బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ కో ఆర్డినేటర్ కొత్తూరి రవీందర్ , అడ్డగట్ల శ్రీధర్, వంగపండ్ల రాజయ్య యాదవ్, కనుకం మల్లన్న, ముత్యాల రవికుమార్ నాయి, భిక్షపతి గౌడ్,మిరియాల మల్లన్న వడ్డెర సంఘం మండల అధ్యక్షులు, మంతెన రాకేష్, తిరుపతి రేణుకుంట్ల, మహేష్ ,శిలపాక హరీష్ ,మంత్రి రాజబాబు, కడపాక రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదం పొంచి ఉంది...!

- కుంగిన రహదారి... ఏర్పడిన గొయ్యి...
- వాహనదారులు, ప్రయాణికులు జర జాగ్రత్త...



**చెన్నారావుపేట, నవంబర్ 12 (జనంసాక్షి):** చెన్నారావుపేట నుండి అక్కల్ చెడ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిలో రాళ్ల కుంట చెరువు సమీపంలో ప్రమాదం పొంచి ఉంది. అక్కల్ చెడ గ్రామ శివారులోని రాళ్ల కుంట చెరువు మత్తడి పోస్తే నీళ్లు బయటికి వెళ్లడానికి రోడ్డుకు అడ్డంగా పైపులను వేశారు. పైపులు వేసిన ఒకవైపు రోడ్డు మొత్తం గొయ్యి ఏర్పడి కుంగిపోయి ప్రమా దకరంగా మారింది. దీంతో అటువైపుగా వెళ్లే వాహనాదారులు, ప్రయాణికు లు గమనించి ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా గొయ్యి చుట్టూ రాళ్లను ఏర్పాటు చేశారు. వెంటనే ఆర్ అండ్ బి, నీటిపారుదల శాఖ అధికా రులు ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా గొయ్యి ఏర్పడి కుంగిన రహదారికి మరమ్మత్తులు చేపట్టాలని గ్రామస్తులు, వాహనదారులు, ప్రయా ణికులు కోరుతున్నారు. అటువైపుగా వెళ్లే వాహనదారులు, ప్రయాణికులు జర జాగ్రత్త మరీ...!

## సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో వారోత్సవాలు

- సీనియర్ సిటిజన్స్ సంఘం మండల అధ్యక్షులు ఈగ సత్యనారాయణ

**చెన్నారావుపేట, నవంబర్ 12 (జనంసాక్షి):** సీనియర్ సిటిజన్స్ సంఘం ఆధ్వర్యం లో వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు సీనియర్ సిటిజన్ సంఘం చెన్నారావుపేట మండల అధ్యక్షులు ఈగ సత్యనారాయణ తెలిపారు. చెన్నారావుపేట మండల కేంద్రంలోని శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయం ఆవరణలో వారోత్సవాల కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈనెల 19 వరకు వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వారం రోజులపాటు సీనియర్ సిటిజన్స్ సంఘం ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ వరంగంటి మల్లయ్య, ట్రెజరర్ వరంగంటి కుమారస్వామి, ముత్యం సాంబయ్య, గాండ్ల కృష్ణమూర్తి, కాసుల ఉపేంద్ర చారి, కేతిడి సమ్మిరెడ్డి, కంది నారాయణరెడ్డి, గట్ల కృష్ణయ్య, పరకాల కొమరయ్య, దొనికల వీరయ్య, తడక నరసయ్య, తోట ఆనందం, మోతె సుగుణమ్మ, పాల్గొన్నారు.



# మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజి



**మల్హర్,నవంబర్ 13 (జనంసాక్షి):** మండలంలోని వల్లెంకుంట గ్రామంలోని ఎస్సీ కాలనీలో మిషన్ భగీరథ నీరు పైప్ లైన్ లీకేజి అయ్యి...భారీ స్థాయిలో నీరు వృధా అవుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు అని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భగీరథ నీరు లీకేజి వల్ల రోడ్ పై భారీ గుంత ఏర్పడి వాహనదారులు ప్రమాదాల బారిన పడి గాయాల పాలవుతున్నారు. లీకేజి వాటర్ సమీప పంట పొలాల్లో కి చేరి పంట నాశనం అవుతుంది అని రైతులు వాపోయారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి పైప్ లైన్ లీకేజి సరి చేసి రోడ్ పై ఏర్పడిన గుంతని పూడ్చి వేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చిన

## తాడిచర్ల భూనిర్వాసితులు



**మల్హర్,నవంబర్ 12 (జనంసాక్షి):** మల్హర్ రావు మండల తహశీల్దార్ కె. రవికుమార్ ను కలసి ఐదు వందల మీటర్ల డేంజర్ జోన్ లో ఉన్న ఇండ్లు, భూముల పరిహారం ఇచ్చుటకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. నిన్న తెలంగాణ జెన్కో, ఎనర్జీ డిపార్ట్మెంట్ చీఫ్ సెక్రటరీ తాడిచర్ల ఓపెన్ కాస్ట్ మైన్ కి వచ్చి డేంజర్ జోన్ లో ఉన్న ఇండ్లను ఓపెన్ కాస్ట్ వ్యూ పాయింట్ నుండి పరిశీలించి డేంజర్ జోన్ లో ఉన్న 1080 ఇండ్లకు నష్ట పరిహారం ఆర్ ఆర్ ప్యాకేజి, ఇంటి స్థలం కలిపి ఒకేసారి మొత్తం అమౌంట్ ఇవ్వమని తెలిపినట్లు తెలిసినది. నిర్వాసితులమైన మేము తాండ్ర మల్లేష్, వాల్మికం ప్రహ్లాద్, కేసరపు చంద్రయ్య, రావుల ఆంజనేయులు, కేసరపు నరేష్, బూడిద సారయ్య, తాండ్ర మార్క్, ఇందారపు సమ్మయ్య, ఇందారపు కుమార్‌లు మాట్లడుతూ 2008 సంవత్సరం లో ఇండ్లకు నంబర్లు వేసి దాదాపుగా పదిహేను సంవత్సరాలు అవుతుంది. చిన్నవారు పెద్దగా ఎదిగి పెళ్లి చేసుకొని స్వంతంగా ఇండ్లు కట్టుకొని వారు వేరే కుటుంబంగా జీవిస్తునారు. వారందరిని పరిగణలోకి తీసుకొని పూర్వం నుండి తాడిచర్ల గ్రామంలో నివసిస్తున్న అందరి ఇండ్లు తీసుకొని 2013 భూసేకరణ చట్ట ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని కోరడ మైనది. లేని పక్షంలో మా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని భూనిర్వాసితులు తెలపడం జరిగింది.

## మహా రుద్ర యాగ మహెూత్సవాన్ని విజయవంతం చేయాలి

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**పరకాల, నవంబర్ 12 (జనంసాక్షి):** పరకాల పట్టణ కేంద్రంలోని శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం లో నవంబర్ 17 సోమవారం రోజున నిర్వహించనున్న మహా రుద్ర యాగ మహెూత్సవాన్ని విజయవంతం చేయాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం రోజున అధికారులతో కలిసి యాగ ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు, నిర్వాహ కులు, సేవా సంస్థల ప్రతినిధులతో ఏర్పాట్లపై సమీక్షించారు. అనంతరం యాగ శాల, భక్తుల వసతి, పార్కింగ్, తాగునీటి, ఫైర్ సేఫ్టీ,అన్నదానం,వంటి సదుపాయాలను సక్రమం గా ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు.యాగం ఘనంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించేందుకు అవసరమైన సహకారాలు అందజేస్తానని అన్నారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.కావున భక్తులు అధిక సంఖ్యలో ఈ మహారుద్రయాగ మహెూత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

# బాలికల అక్రమ నిర్బంధం పైన అవగాహన సదస్సు



**నర్సంపేట నవంబర్ 12 (జనంసాక్షి) :** నర్సంపేట పట్టణంలోని తెలంగాణా మైనారిటీ బాలికల రెసిడెన్సియల్ పాఠశాలలో స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజషన్ ప్రతిభ స్వచ్చంధ సేవా సంస్థల ఆధ్వర్యంలో ఎఫ్.ఎం.ఎం. సాంఘీక సేవా సంస్థ వారి సహకారంతో "బాలల (మాన) అక్రమ రవాణా నిర్మూలన" అనే అంశం పైన బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రిన్సిపాల్ ఎర్రబెల్లి శ్రీపాల అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథి గా పాల్గొన్న నర్సంపేట సీడీపీఓ (చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్)మధురిమ బాలికలను ఉద్దేశించి బుధవారం మాట్లాడుతూ... ఆడపిల్లలు దయిర్యంగా సమస్యలను ఎదిరించే స్థాయికి ఎదగాలని పిలుపు నిచ్చారు. సమస్యల పైన అవగాహన కలిగి ప్రశ్నిస్తేనే సమస్యలకు పరిస్కారం లభిస్తుందని అన్నారు. అపరిచిత వ్యక్తుల పట్ల నిరంతరం అప్రమత్తగా ఉండి తగిన రక్షణ జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపినారు. షీ టీం ఎస్ఐ స్వాతి ఆడపిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ ఆడపిల్లల, మహిళల రక్షణకు షీ టీం కృషి చేస్తుందని తెలియజేశారు. షీ టీం కు ఆడపిల్లల, మహిళల పిర్యాదుల గురించి వివరించారు. ఆడపిల్లలు అపరిచిత వ్యక్తులు పెట్టే ప్రలోభాలకు లొంగ కుండా నిరంతరం అప్రమత్తం గా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపినారు. అపరిచిత వ్యక్తుల ప్రవర్తన పట్ల ఏమాత్రం అనుమానం కలిగినా వెంటనే "పోలీస్-100 మరియు చైల్డ్ హెల్ప్ లైన్-1098" టోల్ ఫ్రీ నంబర్స్ కి ఉచిత కాల్ ద్వారా సమాచారం అందించి రక్షణ పొందాలని తెలిపారు. స్వయంకృషి సంస్థ నిర్వాహకులు "బెజ్జంకి ప్రభాకర్" మాట్లాడుచు ముఖ్యగా ఆడపిల్లలు, మహిళలే అక్రమ రవాణాకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లైంగిక వ్యాపారం కొరకు ఎక్కువగా అక్రమ రవాణా జరుగుతున్నదని తెలిపారు. నిరంతర అప్రమత్తతే దీనికి పరిష్కారం అని తెలిపారు. అనంతరం బాలికలకు అక్రమ రవాణాకు ఎలా గురి అవుతున్నారు, ఎలాంటి జాగ్రత్త లు తీసుకోవాలో వాల్ పోస్టర్స్ ద్వారా వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో స్వచ్ఛంధ సంస్థల సమాఖ్య అధ్యక్షులు, కన్స్యూమర్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్, ప్రతిభ సంస్థ ఉపాధ్యక్షులు బోయిని వెంకటస్వామిలు కూడా ఆడపిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. కార్యక్రమం లో ఉపాధ్యాయ సిబ్బంది నాగలక్ష్మి, సౌమ్య, సలీమా, శ్రీలేఖ, షీటీం నుండి మహిళా కానిస్టేబుల్ సౌమ్య, హెూమ్ గార్డ్ లు రఫీ, రమేష్ , బాలికలు పాల్గొన్నారు.

## ప్రమాదాన్ని నివారించిన ముల్కనూరు

### ఎస్సై రాజు



**భీమదేవరపల్లి, నవంబర్ 12 (జనంసాక్షి):** భీమదేవరపల్లి మండలంలోని బుధవారం కొత్తపల్లి గ్రామ శివారులో పెద్ద ప్రమాదం తప్పింది. చాయ్ విహార్ సమీపంలో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా వేలాడుతూ ఉండగా పరిస్థితిని గమనించిన ముల్కనూరు ఎస్సై రాజు వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించారు.ఆయన చొరవతో విద్యుత్ శాఖ సిబ్బంది తక్షణమే ఘటనాస్థలికి చేరుకుని లైన్‌ను సురక్షితంగా మరమ్మతు చేశారు. దీంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. గ్రామస్తులు ఎస్సై రాజు సమయోచిత చర్యను ప్రశంసిస్తూ ఆయన జాగ్రత్తగా స్పందించకపోతే పెద్ద ప్రమాదం జరిగేది" అని తెలిపారు.ఈ సంఘటన పోలీసు సిబ్బంది ప్రజల భద్రత పట్ల చూపించే బాధ్యతను మరోసారి చాటిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## వాణిజ్య రంగంలో తాజాపరిణామాలపై అవగాహన


- హాజరైన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.రాజిరెడ్డి



**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 12 (జనంసాక్షి) :** స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివుని పెల్లి లోగల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్య రంగంలో తాజా పరిణామాలపై అసోసియేట్ ప్రొఫెసర్ అండ్ అదనపు పరీక్షల నియంత్రికులు డాక్టర్ పి.రాజిరెడ్డి విద్యార్థులకు అవగాహన కల్పించారు. డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ బి.చంద్రమౌళి అధ్యక్షతన బుధవారం వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో విస్తరణ ఉపన్యాసం నిర్వహిం చడంజరిగింది.ఈ కార్యక్రమానికి అసోసియేట్ ప్రొఫెసర్ అండ్ అదనపు పరీక్షల నియం త్రికులు డాక్టర్ పి రాజిరెడ్డి పింగిలి ప్రభుత్వ మహిళ కళాశాల ( స్వయం ప్రతిపత్తి ) హనుమకొండ హాజరై వాణిజ్య రంగాల్లో ఉన్న తాజా పరిణామాలపై విద్యా ర్థులకు విలువైన సూచనలు అందిం చారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ బి చంద్రమౌళి, అధ్యాపకులు మారపాక నాగరాజు,వై గణేష్, అధ్యాప కులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## భీమదేవరపల్లి తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ ఖాళీ కుర్చీ దర్శనం

### ప్రజలు ఎదురుచూపుల్లో



**భీమదేవరపల్లి, నవంబర్ 12 (జనంసాక్షి):** హనుమకొండ జిల్లా భీమ దేవరపల్లి మండల తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గైర్హాజరుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.బుధవారం సీనియర్ అసిస్టెంట్ హాజరు కాకపోవడంతో భూమి పత్రాలు రికా ర్డులు భూ సంబంధిత విధులు వంటి ప్రధాన పనులు పూర్తిగా నిలిచి పోయాయి. ప్రతిరోజూ కార్యాలయానికి వచ్చే ప్రజలు గంటల తరబ డి ఎదురు చూడాల్సి వస్తోంది.ఆయన ఎప్పుడు వస్తారో ఎప్పుడు పో తారో ఎవరికి తెలియదు.భూమి పత్రం కోసం వచ్చిన మాకు ఎదురు చూడడం తప్ప మరో మార్గం లేదు అని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికులు ఈ పరిస్థితిని గమనించి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు.తహసిల్దార్ కార్యాలయంలో సిబ్బంది లోటు సీనియర్ అసిస్టెంట్ హాజరు సమస్యలపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ప్రజలకు ఇబ్బం దులు తలెత్తకుండా చూడాలని అభిప్రాయపడుతున్నారు. ఈ విషయంపై సీనియర్ అసిస్టెంట్ సీమన్ వివరం కోరగా తహసిల్దార్ నన్ను పనిమీద హనుమకొండ ఆర్‌డీఓ కార్యాలయానికి పంపించారు అని తెలిపారు.

## హమాలి యూనియన్ జిల్లా మహాసభను విజయవంతం చేయాలి



**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 12 (జనంసాక్షి) :** ఈనెల 14 న జరిగే హమాలి వర్కర్స్ యూనియన్ జనగామ జిల్లా మహాసభను జయప్ర దం చేయాలని హమాలి కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాపర్తి రా జు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని పలు ఐకెపి సెంటర్ల ను సందర్శించి సెంటర్లో పనిచేసే హమాలి కార్మికులతో మాట్లాడా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14 వ తేదిన హమాలి వర్కర్స్ యూనియన్ జనగామజిల్లా మహాసభ జిల్లా కేంద్రం లో ని సిఐటియు కార్యాలయంలో ఉంటుందని ఈ మహా సభకు జిల్లా వ్యాప్తంగా హమాలీ కార్మికులు హాజరై మహాసభను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్య క్రమంలో సిఐటియు మండల కార్యదర్శి, జిల్లా ఉపా ధ్యక్షుడు కొడపాక యాకయ్య, హమాలి యూనియన్ నాయకులు బొల్లం యాదగిరి, గుమ్ముల కృష్ణమూర్తి, వెలిశాల రాజు, తోడంగల అనిల్,తెల్దారి దశరథ, కత్తు ల రత్నాకర్, పాల్గొన్నారు.

# ఖానాపురం శివారులో నలుగురు గొర్ల దొంగలు అరెస్ట్



**ఖానాపురం , నవంబర్ 12 (జనంసాక్షి):** గొర్రెలను దొంగతనం చేసి అక్రమంగా విక్రయిస్తున్న గొర్రెల దొంగలను అరెస్టు చేసినట్లు ఖానాపురం ఎస్ఐ రఘుపతి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ రోడ్లు సైడ్ పెట్రోలింగ్ చేస్తుండగా మహబూబాబాద్ నుండి ఒక ఆటోలో సెంట్రింగ్ ప్లేట్స్ రాడ్లు వేసుకొని ఒక ఆటో పెట్రోలింగ్ వారికి తారాసపడగా వారిని పట్టుకొచ్చి విచారించడం జరిగిందని అన్నారు. నిందితుడు మాలోత్ శివరాం, ముఖ్య అభిరామ్, గుడిబండ్ల రాము, ద్రాక్షం సుధాకర్, అనే నలుగురు పాల్వంచ కొత్తగూడెం, సుజాతనగర్, బంజర కొత్తగూడెం కు చెందినవారు. ఏప్రిల్ 27న ఖానాపురం శివారులో రెండు గొర్రెలు దొంగతనం చేసి కొరివి అంగడిలో అమ్ముకోవడం జరిగింది. మళ్లీ అక్టోబర్31 రోజున ఖానాపురం శివారులో ఒక గొర్రెను దొంగతనం చేయడం జరిగింది ఆ గొర్రెను నెక్కొండ అంగడిలో అమ్మడం జరిగింది. అట్లాగే అక్టోబర్ 24 రోజున నర్సంపేటలో 41 సెంట్రింగ్ బాక్సులు ప్లేట్స్ దొంగతనం చేయడం జరిగింది. వీటిని వరంగల్ లో అమ్మడానికి ప్లాన్ చేసినారు. గత రెండు రోజుల క్రితం ఖానాపురం శివారులో తండలో రెండు గోర్లు దొంగతనం చేయడం జరిగింది వీటిని కొరివి అంగట్లో అమ్మడం జరిగింది. వీరి వద్ద నుండి ఒక ఆటోను కేశవరావు అనే వ్యక్తి నుండి లీజుకు తీసుకొని పాల్వంచ ఏరియా వ్యక్తి వద్దనుండి తీసుకొని ఆటోలో వెళ్లి దొంగతనాలు చేసుకుంటూ వచ్చిన డబ్బుతో తినడం తాగడం బాగా జల్సాలు చేసే వారమని తెలిపినట్లు ఎస్సై వివరించారు. వీరిని పట్టుకున్న టైంలో జల్సాలు చేయగా గోర్లు అమ్ముకున్న డబ్బులు 39, వేలు అందులో నుండి పోలీసు వారు దొంగల వద్ద నుండి 25000 రికవరీ చేయడం జరిగింది. నాలుగు సెల్ ఫోన్లు సెంట్రింగ్ ప్లేట్స్ సెంట్రింగ్ రికవరీ చేయడం జరిగింది. వీరిని పట్టుకునే సాహసం చేసిన కానిస్టేబుళ్లు, హోంగార్డులు ఒక సుమన్ కానిస్టేబుల్ రాంబాబు కెసి సీతారామరాజు ఎర్రయ్య రమేష్ సంతోష్ వీరస్వామి సంపత్ విజయరామరాజు రమేష్ రాజు జంపయ్య మొదలైన వారు పాల్గొన్నారు.

# ప్రొబెల్ మోడల్ పాఠశాలలో 3డీ స్పెసిటిక్ ని ప్లానిటోరియం షో

- **ఉత్సాహంగా తిలకించిన విద్యార్థులు**



**గణపురం, నవంబర్ 12(జనం సాక్షి) :** గణపురం మండల కేంద్రంలోని ప్రొబెల్ మోడల్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో 3డీ స్పెసిటిక్ ని ప్లానిటోరియం షో ను బుధవారం నిర్వహించారు. పాఠశాల ఆవరణలో తాత్కాలిక సెట్టింగ్ తో థియేటర్ ను ఏర్పాటు చేసి షో ని నిర్వహించారు. ఇగ్లూ ఇల్లు ను పోలిన ఆకృతి లో 180 డిగ్రీల స్క్రీన్‌ని ఏర్పాటు చేశారు. విద్యార్థులకుత్రీడీ గ్లాస్ లను అందజేశారు. విశ్వంలో జరిగే మార్పులను గమనించినట్లుగా అనుభూతిని విద్యార్థులు ఆస్వాదించారు. విశ్వాన్ని చూసిన ఆనందాన్ని అనుభూతిని పొందారు ఈ షో ద్వారా పిల్లలు భవిష్యత్తులో సైంటిస్టులుగా ఎదగడానికి పునాదిరాళ్లుగా ఉపయోగపడతాయని పిల్లలు సైన్స్ విశ్వం పై స్పేస్ పై అవగాహన అభిరుచి పెంపొందించవచ్చని పాఠశాల ప్రిన్సిపాల్ ల్యాదల్ల కృష్ణ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ పబ్బ శంకర్ గౌడ్ సుంకరి జగన్ రెడ్డి ల్యాదల్ల యాదగిరి గౌడ్ ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్‌బిఐ నిబంధన తుంగలోకి

- **నీరుకుళ్ళ యూనియన్ బ్యాంక్ బ్యాంక్ సిబ్బంది నిర్వాకం**



**ఆత్మకూర్, నవంబర్ 12 (జనం సాక్షి):** ఆర్బిఐ నిబంధనలు పాటించకుండా యూనియన్ బ్యాంకు సిబ్బంది ఇష్టారాజ్యంగా వివరించడంతో ఖాతాదారులు ఇబ్బందులు పడుతున్నారు. బుధవారం ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామంలోని యూనియన్ బ్యాంక్ సిబ్బంది సమయపాలన పాటించకుండ కస్టమర్లను బయటకు పంపించి తాళం వేయడంతో ఆరుబయట నిలబడలేక ఖాతాదారులు ఇబ్బంది పడ్డారు. ఈ విషయంపై బ్యాంకు అధికారుల వివరణ కోరగా ఖాతాదారులకు ఇబ్బందులు లేకుండానే చూస్తున్నామన్నారు.

# జిల్లా అభివృద్ధి సమన్వయ కమిటీ (దిశ) సమావేశం

- **జిల్లా ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం - ఎంపీ పోరిక బలరాం నాయక్..**
- **అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాలు..**



**మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్ 12 (జనం సాక్షి):** జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం బుధవారం ఘనంగా జరిగింది. కమిటీ చైర్మన్, పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ అధ్యక్షతన సమావేశం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎంపీ బలరాం నాయక్, ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రాం చంద్రు నాయక్ లు మాట్లాడుతూ జిల్లా ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన పథకాలు సమర్థవంతంగా అమలవుతున్నాయా లేదా అన్నది ప్రతి అధికారి పర్యవేక్షించాల్సిన బాధ్యత ఉందన్నారు. గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్యం, తాగునీరు, వ్యవసాయ రంగాల్లో ప్రగతి సాధించేలా సమన్వయంతో పని చేయాలని వారు సూచించారు. ప్రజల నిత్యావసరాలకు సంబంధించిన పనుల్లో నిర్లక్ష్యం చోటుచేసుకోకూడదని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష చేపట్టామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న రోడ్లు, భవనాలు, మిషన్ భగీరథ, హరితహారం, గ్రామ పంచాయతీ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జిల్లా అధికారులు, దిశ కమిటీ సభ్యులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు. సమావేశం అనంతరం అధికారులు ఎంపీ బలరాం నాయక్‌కు జిల్లా అభివృద్ధి సూచికలపై వివరణాత్మక నివేదికను సమర్పించారు.

# మాజీ ఎంపీటీసీ వేముల వెంకన్నకు ఘన నివాళి



**తొర్రూరు , నవంబర్ 12 (జనం సాక్షి) :** మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం ఉప్పరగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ వేముల వెంకన్న అమెరికాలో అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఆయన స్మృతిలో బుధవారం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వెంకన్న కుటుంబ సభ్యులను పరామర్శించిన తిరుపతిరెడ్డి, వారికి ఆత్మీయంగా ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ...వేముల వెంకన్న ప్రజల సేవలో అంకితభావంతో పనిచేసిన నాయకుడు అని ఆయన సేవలు ఎప్పటికీ గుర్తుండి పోతాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చుంచు సంతోష్, సీనియర్ నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి, మెరుగు మల్లేశం గౌడ్, దేవరకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లని ఇవ్వడం లేదని యువకుడు ఆత్మహత్య



ఆత్మకూరు, నవంబర్ 12 (జనం సాక్షి): మూడు పదుల వయసు దాటిన ఎవరు పిల్లను ఇవ్వకపోవడంతో జీవితం పై విరక్తి చెంది యువకుడు రైలు పట్టాలపై తలపెట్టి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆత్మకూరు మండల కేంద్రంలో చోటుచేసుకుంది. బుధవారం బంధువులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండలం కేంద్రం కు చెందిన భూర నరేందర్ -రమా దంపతులకు ఇద్దరు కుమారులు కూతురు ఉన్నారు. తల్లిదండ్రులు ముందుగా కూతురు వివాహం చేసి చేసిన తర్వాత నుంచి గత నాలుగు సంవత్సరాల నుంచి బూర నరేష్ (32) పెళ్లి సంబంధాలు చూస్తున్నారు. ఎక్కడికిపోయినా పిల్లవాడు ఏం చేస్తున్నారని పిల్ల తల్లిదండ్రులు అడగడంతో హైదరాబాదు అమీర్ పేట్ బట్టల షాపులో పనిచేస్తున్నారని తెలుపడంతో పిల్లను ఇచ్చేందుకు ఎవరు ముందుకు రాలేదు. జీవితంలో నాకు ఎవరు పిల్లను ఇవ్వరని మనస్థాపానికి గురైన బూర నరేష్ మంగళవారం మధ్యాహ్నం ఘట్కేసర్ రైల్వే స్టేషన్ పరిధిలోని మాధవరెడ్డి ఫ్లై ఓవర్ సమీపంలో గోల్కొండ ఎక్స్ప్రెస్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నారు. రైల్వే స్టేషన్ పోలీసులు తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో కుటుంబ సభ్యులు రోధించుకుంటూ గాంధీ ఆసుపత్రికి పోయినట్లు బంధువులు తెలిపారు. బుధవారం గాంధీ ఆసుపత్రిలో పోస్టుమార్టం చేసుకొని ఆత్మకూరు తీసుకువచ్చారు. సాయంత్రం ఆత్మకూరులో అంత్యక్రియలు నిర్వహించారు. బుర సురేందర్ గౌడ్ రమా దంపతులకు పెద్దకొడుకు నరేష్ గౌడ్ రావడంతో తల్లిదండ్రులు బంధువులు కన్నీరు పెట్టుకున్నారు. గ్రామస్తులు సైతం కంటతడి పెట్టుకున్నారు.

# నగరం లో ఆసియన్ అభివృద్ధి బ్యాంకు ప్రతినిధుల పర్యటన...

- **ముంపు ప్రాంతాల, నాలా స్థితిగతులను పరిశీలించిన ప్రతినిధుల బృందం...**



**వరంగల్ బ్యూరో, నవంబర్ 12 (జనం సాక్షి) :** ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యం లో నగరం లో చాలా ప్రాంతాలు ముంపుకు గురయి ఆస్తి నష్టం జరిగిన నేపధ్యం లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో పాటు ఆసియా డెవలప్మెంట్ బ్యాంక్ (ఏ డి బి) ప్రతినిధుల బృందం బుధవారం బల్దియా పరిధి హన్మకొండ లోని లష్కర్ సింగారం వరంగల్ పరిధి లోని ఖిలా వరంగల్ ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి లో నాలా స్థితి గతులను పరిశీలించారు. ఈ సందర్భం గా ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ (ఏ డి బి)ప్రతినిధి జితేంద్ర వరద ముంపు ప్రాంతాలలో ఎలాంటి చర్యలు చేపడితే ఉపయుక్తంగా ఉంటుందో అధికారులను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ ప్రపంచం లోని చాలా దేశాల్లో వరద ముంపు ప్రకృతి విపత్తులు జరిగినపుడు ఆర్థిక పురోగతి అందించడానికి కృషి చేస్తుందని, ఐదు, పది సం.ల కోసం చేపట్టాల్సిన చర్యలను ఏ డి బి స్థానిక సంస్థలకు సూచిస్తుందని, విపత్తుల ద్వారా దెబ్బతిన ప్రాంతాలను పునరుద్ధరించడం తో పాటు స్థానికులకు పునరావాసం కల్పించడానికి తగు చర్యలు చేపడుతుందని. నాలా పక్కన నివాసం ఉంటున్న ప్రజలు వరదల వల్ల ఏవిధంగా ప్రభావితం అయ్యారు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ( కుడా) మినీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశం లో బల్దియా, ఇరిగేషన్ , కుడా రెవిన్యూ విభాగాల అధికారులతో మాట్లాడి వరద వల్ల ప్రభావితం ఐన ప్రాంతాలు జరిగిన నష్టం తాలూకు సమాచారాన్ని అందుకు గల కారణాలను అడిగి తెలుసుకొని ఆయా విభాగాలు సమగ్ర సమాచారాన్ని అందించాలని వరదల వల్ల నష్టం తో పాటు ప్రజల ఉపాధి అవకాశాలు, జీవన ప్రమాణాలు దెబ్బతినే అవకాశం ఉంటుందని ఇందుకోసం అన్ని అంశాలు పరిగణ లోకి తీసుకొని ఏ డి బి ద్వారా తగు చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కుడా సిపిఓ అజిత్ రెడ్డి బల్దియా ఎస్ ఈ సత్యనారాయణ ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఇరిగేషన్ డి ఈ లు హర్షవర్ధన్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.